తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : తలసాని

కంటోన్మెంట్,అక్టోబర్ 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే దర్శంగా నిలిచాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం మారేడ్‌పల్లి లోని తన నివాసంలో 72 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఒక్కొక్కరికి రూ.1 లక్ష 116 చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పేదింటి ఆడపడుచు పెళ్లికి 1 లక్ష 116 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన కార్పోరేటర్లు లక్ష్మి, హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు కులరూప హరిక్రిష్ణ, అత్తెల్లి అరుణ గౌడ్, తేజ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న బి.మహేష్‌గౌడ్

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి

కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : మహేష్‌గౌడ్

మెహిదీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ, లంగర్‌హౌస్, టోలిచౌకి, జియాగూడ, నానల్‌నగర్ డివిజన్‌లకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్వాన్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బి.మహేష్‌గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్వాన్ బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు నాయకులు ముంగి రఘుపాల్‌రెడ్డి, ఆకుల చంద్రశేఖర్, ప్రేమ్‌కిషోర్, వినోద్‌సింగ్‌లు ఉన్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి

జలమండలి జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న దేవర వంశీ

మెహిదీపట్నం, అక్టోబర్ 05, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ డివిజన్ ఉషోదయ కాలనీలో నెలకొంటున్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం బిజెపి నాయకులు దేవర వంశీ కాలనీవాసులత కలిసి జలమండలి డివిజన్ -3 జనరల్ మేనేజర్ మహేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..ఉషోదయ కాలనీలో డ్రైనేజీ సమస్యలు నిత్యకృత్యంగా మారాయన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఆరోపించారు. కిందిస్థాయి సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తే సమస్యలుండవన్నారు. వెంటనే అధికారులు ఉషోదయ కాలనీలో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో బిజెపినాయకులు అనీల్, కాలనీవాసులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : లాస్య

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను అందజేస్తున్న లాస్య నందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివాసం ఉంటున్న 1,205 మంది లబ్ధిదారులకు మేడ్చెల్, మల్కాజిగిరి జిల్లాలోని దుండిల్‌లో ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం అభినందనీయమని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. గురువారం లబ్ధిదారులకు లాస్య ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టా రన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్,మార్కెట్ డైరెక్టర్ నారాయణ, మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, అనితా ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు హరిశ్, పింజర్ల మురళీ యాదవ్, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

స్వచ్ఛతా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

బేగంపేట అక్టోబరు 5, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలని, హైదరాబాద్ సార్టింగ్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె. సంతోష్ నేత అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయ ప్రాంగణంలో ఉన్న పోస్టల్ శాఖ నేషనల్ సార్టింగ్ హబ్ ఉద్యోగులు స్వచ్ఛతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన సార్టింగ్‌హబ్ ఉద్యోగులు 100 మంది బేగంపేట విమానాశ్రయం నుంచి రసూల్‌పురా మీదుగా హైదరాబాద్ పబ్లిక్ స్కూలు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని సార్టింగ్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె.సంతోష్ నేత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్లకార్డులను ప్రదర్శించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలు నాటడం, ప్లాస్టిక్‌ను నిర్మూలించడం తదితర అంశాలను ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సార్టింగ్ హబ్ మేనేజర్ కె.విద్యాసాగర్, హెచ్. శరత్‌కుమార్, ఆర్.సుభాని, బి ఎన్ పి ఎల్ ఇంచార్జి జి.నర్మద, మంజూషా వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో గురువారం ఎంజిఎన్ గ్రౌండ్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. కుల మతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం అందరిని ఐక్యమత్యంగా కలిసి మెలిసి ఉండేలా చేస్తు ఈ బతుకమ్మ వేడుకల్లో మాగంటి గోపినాథ్ దాదాపు 4500మంది ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రహమత్ నగర్ డివిజన్‌కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి, డివిజన్‌నాయకులు నజీర్, జాఫర్, అరుణ్, నాగరాజు, రాకేష్, మాన్సూర్, ఫయాజ్, సింగరి శ్రీనివాస్, షరీఫ్, సంజీవ్‌రావు, చోటూ, జగన్, రాజు, ధనుజ, స్రవంతి, సోనీ, జబ్బార్, గోపిచంద్, విలియమ్స్, ప్రేమ్, ప్రాంక్లిన్, బసప్ప పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గోపినాథ్

ఈ సారైనా ఓట్లు వేస్తారా?

◆సగానికంటే తక్కువే ఓటింగ్

◆ఎన్నికలు వస్తే చాలు ఊరిబాట

హైదరాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త

హైదరాబాద్ మహానగరంలో ఫైనల్ ఓటర్లు లిస్టు సిద్ధమైంది. జిల్లా పరిధిలోఉన్న 15 నియోజక వర్గాలలో 44,42,458మంది ఓటర్లు ఉన్నారు. చాలా మంది ఓటరు లిస్టులో పేర్లు ఉన్న ప్పటికీ ఓటు మాత్రం వేయడంలేదు.అయితే అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు ఎంతో ప్రయత్నాలు చేసినప్పటికీ ఆశించిస్థాయిలో ఫలితం కని పించడం లేదన్నారు. 44 నుంచి 46 వరకు వరకు మాత్రమే ఓటింగ్ శాతం నమోదు అవుతుంది. కనీసం ఈసారైనా ఓటింగ్ పెంచేందుకు అధికా రులు అధికారులు తీవ్రస్థాయిలో కసరత్తును ప్రారంభించారు. ఈసారైనా ఓటుహక్కును వినియోగించుకుంటారా? లేదంటే మళ్లీ గ్రామాలకు వెళ్లి అక్కడ ఓటు హక్కును వినియోగించుకుంటారా? అన్న దానిపై అధికారులు సంగ్గిగ్ద పరిస్థితుల్లో ఉన్నారు. ఎన్నికలు వచ్చాయంటే చాలు ఊరిబాట పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో కేవలం ఐడెంటీ కోసమే నమోదు చేసుకుంటున్నారని పలువురు అధికారులు అంటున్నారు. పలువురుకి అక్కడా ఇక్కడ ఓటు హక్కు ఉండడంతో ఓటింగ్ శాతం పడిపోతుంది.

అధికారుల లెక్కల ప్రకారం జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల పరిధిలో 44,42,458 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మొత్తం పురు షులు 22,79,581 ఉండగా, మహిళలు 21,62,577 మంది ఉన్నారు. ఇతరులు 300 మంది ఉన్నారు. అయితే వీరంతా 3986 పోలింగ్ బూత్‌ల నుంచి

తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా వికలాంగు లకు సైతం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

కానీ చాలా నియోజకవర్గా లలో సగానికంటే తక్కువ మాత్రమే ఓటింగ్ శాతం నమోదు అవుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్న ఫలితం కనిపించడం లేదు. స్వచ్ఛంద సంస్థలు, ఇతర మాధ్యమాల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నారు. కాని ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. కనీ సం ఈసారైనా ఓటింగ్ శాతం పెరుగుతుందా? లేదా? అన్నది వేచిచూడాల్సిందే.

నియోజకవర్గం	పోలింగ్ బూతులు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ముషీరాబాద్	274	151494	142641	12	294147
మలక్‌పేట	300	158006	153808	13	311824
అంబర్‌పేట	236	137385	133332	11	270728
ఖైరతాబాద్	245	150892	138639	27	289558
జుబ్లిహిల్స్	329	198204	177207	19	375430
సనత్‌నగర్	229	127436	117502	8	244946
నాంపల్లి	277	165767	155383	9	321159
కార్వాన్	311	181799	172027	7	353833
గోషామహల్	235	139526	127353	30	266909
చార్మినార్	198	117480	106557	28	224065
చాంద్రాయణగుట్ట	305	164437	163825	31	328293
యాకత్‌పుర	332	176624	170973	28	347625
బహదూర్‌పుర	263	157142	153626	51	310819
సికింద్రాబాద్	220	129144	127392	19	256555
కంటోన్మెంట్	232	124245	122315	7	246567
మొత్తం	3986	2279581	2162577	300	4442458

ఉద్యమాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ సాకారం

చిక్కడపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త: కవులు, రచయితల దిక్వార స్వరాలు, చేసిన ఉద్యమాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ కల సాకారం అయిందని ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సాహితీ జిగిషు సాహితీ, సాంస్కృతిక సంస్థ, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి రచించిన 'స్వాతంత్ర్యోత్తర కాలమునందలి ప్రజా కవిత్వం' గ్రంథావిష్కరణ సభ విశ్రాంత అచార్యులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన చిక్కడపల్లి శ్రీ త్యాగ రాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. స్వాత్ర్యోద్యమ కాలం అనంతరం మహానుభావులు కాళోజీ, పీవీ.నరసింహారావు, డాక్టర్ సి.నారాయణ రెడ్డి, దాశరథి, శ్రీశ్రీ, జ్వాలాముఖి, చలబండరాజు వంటి వారు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, గురుకుల విద్యాలయసంస్థ విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ ఎం.దత్తాత్రేయశర్మ, సాహితీ

ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ రమణాచారి

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి తదితరులు

వేత్త ఆచార్య సుమతీ నరేంద్ర, ఆధ్యాత్మికవేత్త మరుమాముల వేంకటరమణశర్మ, నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారుపల్లి రామచంద్రరావు, డాక్టర్ లలితవాణి, ఉపాధ్యక్షుడు రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కవిసమ్మేళనంలో కవులు పొత్తూరి సుబ్బారావు, పెద్దూరి వెంకటదాసు, గుళ్లపల్లి ఆంజనేయులు, రఘుశ్రీ, కవయిత్రులు పొత్తూరి విజయలక్ష్మి, శిష్టా మాధవి, అలివేణి, ధూళిపాళ అరుణ, పి.వి. ఉమాశశి తదితరులు తమ కవితలను వినిపించారు. ఇందులో భాగంగానే అటువంటి మహనీయుల జయంతి, వర్ధంతులను ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అధికారికంగా నిర్వహించుకోవడం ఇందులో ప్రత్యేకత అని అన్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేయటమే లక్ష్యం

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ధర్నాచౌక్, అక్టోబర్ 5, ప్రభాతవార్త: పేదలు కలలు కనే సొంతింటిని వారికి అందచేయటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్పష్టం చేశారు. గురువారం మూడో విడత డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో భాగంగా అంబర్‌పేటకు చెందిన 1164 మంది లబ్ధి దారులకు ఆయన డిప్యూటి స్పీకర్ పద్మారావుగౌడ్‌తో కలసి అందచేశారు. ఈ సందర్భంగా కాలేరు వెంటకేష్ మాట్లాడుతూ నిరుపేదలకు శాశ్వత నివాసం కల్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదములు తెలిపారు. పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారని కొనియాడారు. అంబర్‌పేట ఎంసీహెచ్ గ్రౌండ్స్‌లో లబ్ధిదారుల సంబురాలలో పాల్గొని అనంతరం లబ్ధిదారులతో కలసి ఆయన రాంపల్లికి చేరుకుని ఇళ్ల పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్ కుమార్‌గౌడ్, పద్మావెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేయాలని దక్షిణభారత అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షుడఉ సుధా నాగేందర్ డిమాండ్‌చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడారు. దక్షిణభారతదేశంలో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని, గతంలో పార్లమెంట్ స్టాండింగ్ కమటీ, లా కమిషన్‌లు ప్రతిపాదించాయని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ఏర్పాటు చేస్తేనే దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంపై వెంటనే ఒత్తిడి తేవాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. ఈ బెంచ్ ఏర్పాటు చేయడం వల్ల ఉపయోగాలు ఎన్నో ఉన్నాయన్నారు.

రోజుకో వెరైటీతో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్..

మెనూ రిలీజ్ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబరు 5 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో ఇక నుంచి ప్రతిరోజూ పిల్లలకు ఉచితంగా బ్రేక్ ఫాస్ట్ పెట్టనున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమల్లోకి తేనున్నారు. శుక్రవారం ఈ ప్రాజెక్టును సిఎం కెసిఆర్ ప్రారంభించనుండగా, నగరంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, స్థానిక ఎమ్మెల్యేలు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభిస్తారు. ప్రతి స్కూల్‌లో రెగ్యులర్‌గా ఉదయం 8గంటలకు టిఫిన్ పెట్టనున్నారు. ఏ రోజు ఏ టిఫిన్ అని వారంలో ఆరు రోజులు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పెడతారు. ఏరోజు ఏంటీ అనే లిస్ట్ సైతం రిలీజ్ చేశారు అధికారులు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ ఇవ్వనుంది ప్రభుత్వం. పిల్లలకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

సోమవారం: ఇట్లీ సాంబర్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ.

మంగళవారం:పూరీ, ఆలూ కుర్మా లేదా టమాటా బాత్, సాంబర్.

బుధవారం: ఉప్మా సాంబార్ లేదా కిచిడీ, చట్నీ.

గురువారం: మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్.

శుక్రవారం: ఉగ్గాని లేదా పోహ లేదా మిల్లెట్ ఇడ్లీ లేదా చట్నీతో రవ్వ కిచిడీ. శనివారం:పొంగల్, సాంబర్ ఏలదా వెజ్ పులావ్, రైతా లేదా ఆలూ కుర్మా

ఎన్నికల హామీలన్నింటిని నెరవేర్చాం : ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 5 ప్రభాతవార్త : గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నార్సింగి మున్సిపల్ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరేవుల, వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట్, కోకాపేట్, నార్సింగి గ్రామాలలో రూ.18.55 కోట్లతో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, బీటీ రోడ్ల పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత,పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఏ సమస్యను నా దృష్టికి తీసుకు వచిచనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని వివరించారు. వరుసగా మూడుమార్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని, మరో మారు ఆశీర్వదించి సీఎం కేసీఆర్ నాయకత్వంను బలపర్చాలని కోరారు. ఏనాడు ప్రజల సమస్యలపై స్పందించని ప్రతిపక్ష నేతలు ఇప్పుడు ఎన్నికల జాతర వచ్చిందని బయటకు వచ్చి అసత్య ఆరోపణలు, మాయ మాటలు చెబుతారని, వారికి ఓటుతో పోటు పొడువాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, కౌన్సిలర్లు శివారెడ్డి, అరుణజ్యోతి, యాదమ్మ, పత్తి శ్రీకాంత్, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్, అమరేందర్‌రెడ్డి, విజయ్‌బాబు, దుర్గేష్ యాదవ్, సీనియర్ నేతలు పొన్న రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కుంట శ్రీనివాస్‌కు భారత్ ఐకాన్ నేషనల్ ఆవార్డు

తార్నాక, అక్టోబర్ 5 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీకిలో ఇటీవల పిహెచ్‌డీ డాక్టరేట్ పొందిన డా.కుంట శ్రీనివాస్‌కు అరుదైన గౌరవం దక్కింది. జర్నిలిజం, విద్యారంగంలో కొంతకాలంగా విశేస సేవలందిస్తున్న డా. కుంట శ్రీనివాస్ సేవలను గుర్తించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా అందించే భారత్ ఐకాన్ నేషనల్ ఆవార్డును అందజేశారు. డా.పుట్టసురేష్ ఒ.యూలో ఏబీవీపి నేతగా విధ్యారంగ సమస్యలపై గలమెత్తాడంతో పాటు ప్రత్యేక తెలంగాణ కోసం పాడాడారు. సామాజిక సృహతో స్ఫూర్తి వంతమైన సేవలందించడంతో పాటు వివిద పత్రికల్లో అనేక వ్యాసాలు రాశారు. ఈ ఆవార్డు రావడం తనకు ఎంతో గర్వంగా సంతోషంగా ఉందని డా.సురేష్ పేర్కొన్నారు. ఇక ముందు ఇదే స్ఫూర్తితో మరింత సేవా దృక్పదంతో తన సేవలను కొనసాగిస్తానని చెప్పారు.

మైనంపల్లికి అండగా కాంగ్రెస్ సీనియర్లు

అల్వాల్, అక్టోబరు 10 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎమ్మెల్యే మైనంపల్లికి మద్దతుగా నిలిచారు. గురువారం ఓల్డ్‌అల్వాల్ లోని ఫంక్షన్‌హాల్‌లో సర్కిల్ పార్టీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన వీరు పార్టీ బి ఫామ్ ఎవరికి ఇచ్చినా అండగా ఉంటామని స్పష్టం చేశారు. దశాబ్దాలు కాలంగా పార్టీకి సేవ చేస్తున్నామని భవిష్యత్తులోనూ అదే విధంగా నడుచుకుంటామని తెలిపారు.కాంగ్రెస్‌వాదులుగా ఉండడానికే ఇష్ట పడతామన్నారు. అధిష్టానం టిక్కెట్ ఎవరికి ఇచ్చినా వారి గెలుపు కోసం పని చేయడం తమ బాధ్యతని తెలిపారు.కార్యక్రమంలో నేతలు చంద్రశేఖర్, కృష్ణగౌడ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సంతోష్‌రెడ్డి, పాండు, శివశంకర్, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వీనస్‌మేరి, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు దోహదం : ఎసిపి

బేగంపేట అక్టోబరు 5,ప్రభాతవార్త : కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలతో పాటు వివిధ వ్యాపార సంస్థలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవల్ల ఆయా ప్రాంతాలు సీసీ కెమెరాల నిఘా నడుమ సురక్షితంగా ఉంటాయని బేగంపేట ఏసీపీ వివిఎస్ రామలింగరాజు అన్నారు. గురువారం ఓల్డ్‌బోయిన్‌పల్లి 119 డివిజన్ సాయి నారాయణ పురి కాలనీలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ రామలింగరాజు కార్పొరేటర్ ముద్దంతో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రామలింగరాజు మాట్లాడుతూ కాలనీలు, సొసైటీతోపాటు షాపింగ్‌మాల్స్, పెట్రోలు పంపులు ప్రతిఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లైతే నేరాల సంఖ్యను నియంత్రించే అవకాశం ఉందన్నారు.అలాగే ఒకవేళ నేరం జరిగినా నిందితులను వేగంగా గుర్తించే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ కాలనీలు, సొసైటీలలో సీసీ కెమెరాలను తప్పక ఏర్పాటుచేసుకోవాలని ఆయన సూచించారు. కార్పొరేటర్ ముద్దం మాట్లాడుతూ నేటి పరిస్థితులలో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మధుసూధన్‌రెడ్డి, శంకరరాజు, బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణరెడ్డి, నాగయ్య, బీఆర్ఎస్‌నాయకులు కర్రె జంగయ్య, ఇర్ఫాన్, డివిజన్ ప్రశిడెంట్ మేకల హరినాథ్,మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ఓటర్ల జాబితా 6,69,253 ఓటర్లు

పురుషులు 3,51,307, మహిళలు 3,17,793, ఇతరులు 153 మంది

కుత్బుల్లాపూర్, అక్టోబరు 5 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల సంఖ్య 6,69,253కి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 2018 ఎన్నికల్లో 5,60,096 కాగా ప్రస్తుత ఐదేళ్లలో కొత్తగా నమోదైన ఓటర్లు 6,69,253 వున్నారు. కొత్తగా జాబితాలో 1,43,164 మంది ఓటర్లు కొత్తగా చేరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి నాగమణి ఓటర్ల వివరాలను వెల్లడించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబరు 19వరకు కొత్త ఓటర్ల నమోదుకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుత ఓటరుజాబితా ప్రకారం పురుషులు 3,51,307 కాగా, మహిళలు 3,17,793, ఇతరలు 153చేరారు. మొత్తం నియోజకవర్గ పరిధిలో 582పోలింగ్‌బూత్‌లు నిర్ణయించగా ఒక్కో పోలింగ్‌బూత్‌లో 1400ఓటర్లు వుండేలా నిర్ధారించనట్లు తెలిపారు.

స్ట్రీట్ వెండర్స్‌కు గులాబీ గొడుగుల పంపిణీ

కంటోన్మెంట్,అక్టోబర్ 5 ప్రభాతవార్త: మోండా మార్కెట్‌లోని పుట్‌పాత్‌లపై చిరువ్యాపారం చేసుకుంటున్న స్ట్రీట్ వెండర్స్‌కు గురువారం గొడుగులను ఉచితంగా అందజేశారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వీధి వ్యాపారులకు గొడుగులను అందజేయడం జరుగుతుందని బిఆర్ఎస్ నేతలు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరిక్రిష్ణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, రాములు, మురళీ, శ్యామ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలే అన్నిరంగాలలో గుర్తింపును సాధించాలి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 5 ప్రభాతవార్త : భారత పార్లమెంట్‌నుండి వార్డుస్థాయి వరకు మహిళలు అన్ని రంగాలలో తమసత్తాచాటి సమర్థతను రుజువుచేసుకోల్సిన సమయం ఇదేనని వనిత మహిళా డిగ్రీకళాశాల నిర్వాహకులు డాక్టర్ నరేశ్ కొణదల అన్నారు. చింతల్ వనిత మహిళా డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోపాన్యాసం ఎన్ఆర్‌సి గార్డెన్స్‌ల నిర్వహించిన సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె.లావణ్య నరేశ్, డీన్ కె.మౌనిక, డైరెక్టర్ హరికృష్ణ, ప్రిన్సిపల్ ఆర్.రాజయ్యలతో కలిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు నిరంతరం పురుషులకు సమానంగా పోటీపడి అన్నిరంగాల

బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్ల సమస్యలు పరిష్కరించండి

ఎక్సైజ్‌శాఖ కమిషనర్‌కు అసోసియేషన్ ప్రతినిధుల వినతి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దామోదర్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 5,ప్రభాతవార్త: రాష్ట్రంలో రెస్టారెంట్, బార్ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ఎండీ ముషరఫ్ ఆలీ ఫారుఖీని కోరారు. ఈమేరకు గురువారం కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జి.దామోదర్‌గౌడ్, గౌరవ సలహాదారులు బాల్‌రాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ బ్యాంకులకు సెలవు దినాలు ఎక్కువగా ఉండటం వల్ల తమకు సరైన గ్యారెంటీ ఇవ్వలేకపోయారని, బ్యాంక్ గ్యారెంటీకి 15రోజుల గడువు ఇవ్వాలన్నారు. అలాగే ఈమధ్య ఎక్సైజ్‌శాఖ అధికారులు బార్లలో చెకింగ్ చేసి ..బార్ల ప్లాన్ చూపించలేదని వాయిలేషన్ ఉందని కేసులు నమోదు చేశారని అలాగే లక్ష రూపాయలు పెనాల్టీ కట్టాలని స్టేషన్ ఆఫీసరున్ల నోటీసులు ఇచ్చారన్నారు. దీన్ని మొదటితప్పుగా క్షమించి కేసులను కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణలోని అన్నిజిల్లాల్లో వైన్‌షాపులు రాత్రి 10గంటలవరకు అనుమతిచ్చారని..హైదరాబాద్‌లో మాత్రం 11గంటలవరకు అనుమతిచ్చారన్నారు. ఇక్కడా 10 గంటలకు మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బార్ లైసెన్స్ విధానాన్ని ఆటో రినివల్ కాకుండా 5ఏళ్ల లైసెన్స్ ఉండే విధంగా కొనసాగించాలన్నారు. అంతేకాకుండా బార్ సెలవుల దినాలు ఆగస్టు 15, జనవరి 26, గాంధీజయంతి అన్నారని కానీ ఈమధ్యన ప్రతిదానికి బంద్ చేపిస్తున్నారని దీంతో తాము వ్యాపారంలో ఇబ్బంది పడుతూ లైసెన్స్ ఫీజులు చెల్లించి నష్టపోవాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వాలు సెలవు దినాలకు లైసెన్స్ ఫీజుల రీఫండ్ ఇచ్చేవారని ఇప్పుడుకూడా రీఫండ్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

ఓటు చైతన్యం ద్వారా బహుజన రాజ్యాధికారం

బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్

చిక్కడపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను 8న విడుదల చేయబోతున్నట్లు ఫ్రంట్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ ప్రకటించారు. బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి నల్లా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సాధనకై సాగే ఉద్యమంలో ఓటు చైతన్యం ద్వారా బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజంలో 93శాతం ఉన్న బహుజన ప్రజలను సామాజికంగా అతి స్వల్ప జనాభా కలిగిన ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలు పాలించడం వల్లే తెలంగాణ సమాజంలో అసమానతలు ఏర్పడ్డాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాలు బిఎల్ఎఫ్‌తో కలిసి ఎన్నికల్లో పనిచేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 8న ఓంకార్ భవన్‌లో బిఎల్ఎఫ్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన విడుదల చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌లు దండి వెంకట్, వనం సుధాకర్, కె.పర్వతాలు, నూనె వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, ఎస్.సిద్దిరాములు, కుంభం సుకన్య, సుబ్బని లత వి.తుకారం నాయక్, మేత్రి రాజశేఖర్, పి.రాంబాబు, కె.మధు, వడ్ల సాయికృష్ణ, వర్రికల్ గోపాల్, పల్లె మురళీ, కె.సమ్మయ్య, ధనలక్ష్మి, సిహెచ్.నర్సయ్య, ఎలిమినేటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌కు సౌత్ ఆఫ్రికా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్

కంటోన్మెంట్,అక్టోబర్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లికి చెందిన వరల్డ్ పాస్టెస్ట్ పియానో ప్లేయర్ డాక్టర్ టీ.ఎస్.సతీష్‌కుమార్‌కు అరుదైన గౌరవం లభించింది. సౌత్ ఆఫ్రికా దేశంలోని ఘనాకు చెందిన ప్రఖ్యాత విశ్వ విద్యాలయం వెబ్బిక్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అక్కడి యూనివర్సిటీ వీసీ పిలిక్స చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సంగీత విభాగంలో వెబ్బిక్‌యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

టిఫిన్ బండిని అందజేసిన జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 05, ప్రభాతవార్త

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నటరాజ్ నగర్‌లో నివాసం ఉండే లక్ష్మక్క అనే బీజెపి సీనియర్ కార్యకర్త జీవన ఉపాది కల్పనకై హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి తన వంతు సహాయంగా గురువారం టిఫిన్ బండిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లంకాల దీపక్‌రెడ్డి, గంగరాజు, ప్రేమ్‌కుమార్, ప్రసన్న, కిలారి మనోహర్, ఇందిరా, శ్రీధర్‌రెడ్డి, విజయ్ కుమార్, సంజీవ్, జ్యోతి, కల్పనసింగ్, అన్నపూర్ణ, గోపి, శ్రీనివాస్, నవీన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కూకట్‌పల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి విఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్డేపల్లిరాజేశ్వరారావు గురువారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో ఐశ్వర్య అనే అమ్మాయి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు వెంట బాలానగర్ అధ్యక్షులు రమేష్, స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

హైటెన్షన్ పోల్‌ను ఎక్కిన యువకుడు

సైదాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త: మద్యం మత్తులో ఒక యువకుడు హైటెన్షన్ కరెంట్ పోల్‌ను ఎక్కి హల్ చల్ చేశాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయించడంతో ప్రమాదం తప్పింది. సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి కాలనీకి చెందిన మోహన్ బాబు భార్యతో గొడవ పడడంతో ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయింది. గురువారం అతిగా మద్యం తాగిన మత్తులో మోహన్‌బాబు శంకేశ్వర్ బజార్‌లోని హైటెన్షన్ కరెంటు పోల్‌పైకి ఎక్కాడు.ఇది గమనించిన స్థానికులు సైదాబాద్ పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే వారు విద్యుత్ శాఖ వారికి సమాచారం అందించి కరెంటు సరఫరాను నిలిపివేయించారు. అనంతర ం మోహన్ భార్య, పిల్లలను సంఘటనా స్థలానికి పిలిపించి కరంటుపోల్‌పైకి ఎక్కిన మోహన్‌ను సముదాయించడంతో అతని కిందకు దిగాడు. కాగా గతంలో కూడా మూడు సార్లు ఇదే విధంగా మోహన్ కరెంటు పోల్‌పైకి ఎక్కి అందరికి ముచ్చెమటలు పట్టించాడు.

చోరీ కేసులో నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: హుక్కాప్లెవర్స్‌ను దొంగలించిన తప్పించుకు తిరుగుతున్న నలుగురు ముఠా సభ్యులను అబిడ్స్‌పోలీసులు పట్టుకుని వారి నుంచి 2 లక్షల 30 వేల విలువైన హుక్కా ప్లేవర్స్, ఒక ఆటో, 2 ద్విచక్ర వాహనాలు, 3 సెల్‌ఫోన్లులు స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ టి.నరి స్ంహారాజుతో అబిడ్స్ ఎసిపి చంద్రశేఖర్ మాట్లాడుతూ అబిడ్స్,ఎంజె మార్కెట్‌లోని అగరా వ్ల్ ఛాంబర్, ట్రూప్‌బజార్‌లో హుక్కా షాపుల్లో దొంగతనం పాల్పడ్డారు.పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ముఠాలోని మొహమ్మద్ ఇర్ఫాన్,మొహమ్మద్ సోహైల్, మొహమ్మద్ మసూద్, మొహమ్మద్ అథేర్‌లు జల్సాలకు అలవాటుపడి ఇలాంటి దొంగతనాలకు అలవాటుపడుతున్నట్లు చెప్పారు. విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ కేసును అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

హోంమంత్రి మహమ్మద్ మహబూబ్‌ఆలీ

రాచకొండ సీపీ కమిషనర్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు మహమూద్‌ఆలీ, మల్లారెడ్డి

బోడుప్పల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త: ప్రజల రక్షణ, ప్రజాసంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహబూబ్‌ఆలీ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సీపీఆర్ఐ సమీపంలో గురువారం రాచకొండ పోలీస్‌కమిషనరేట్ నూతన భవన నిర్మాణ సముదాయానికి ఆయన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, సీపీ డిఎస్.చౌహాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ దేశంలోనే విస్తీర్ణ పరంగా అతిపెద్దదని, నగర పరిధినేకాక ఇతర సమీప జిల్లాలను కలుపుకొని పనిచేస్తూ జంట నగరాల శాంతి భ ద్రతల పరిరక్షణలో ప్రముఖపాత్ర పోషిస్తుందన్నారు. సీసీ కెమెరాల సంఖ్యలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉ ందని పోలీస్ పెట్రోలింగ్ కోసం ఇన్నోవాలను ఇచ్చిన ప్రథమ రాష్ట్రం తెలంగాణ అని, ప్రజాసంక్షమం కోసం పనిచేస్తున్న పోలీస్‌శాఖకు అన్నివేళలా ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని హోం మంత్రి పేర్కొన్నారు. కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రూ.78 కోట్లతో రాచకొండ కమిషనరేట్ నూతన భవన సముదాయం నిర్మాణాన్ని తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేడిపల్లిలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్ మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించడానికి తోడ్పడేలా కేటాయించిన స్థలంలో సువిశాల ప్రాంగణంలో నూతన కమిషనరేట్ భవన సముదాయ నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న వివిధ రకాల పోలీసు విభాగాల అధికారులు, సిబ్బందికి సంబంధించిన భవనాలు అన్ని ఈ ప్రాంగణంలో ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి నగరంలోకి వస్తున్న అక్రమ మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకొని ఎన్నో కేసులు నమోదు చేసశామని, మానవ అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినటువంటి ముఠాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ప్రజాసంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాచకొండ కమి షనరేట్ ఎల్లవేళలా పాటుపడుతుందని సీపీ పేర్కొన్నారు.

ఈ కార్య క్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్, ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి, మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, సైబర్‌క్రై ం డీసీపీ అనురాధ, ఎస్ఓటీ డిసిపిలు గిరిధర్, మురళీధర్, రోడ్‌సేఫ్టీ డీసీపీ శ్రీబాలా, అడిషనల్ డీసీపీ, ఏసీపీలతో పాటు పీర్జాదీగూడ, బోడుప్పల్, జవహార్ నగర్ కార్పొరేషన్ల మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, డిప్యూటీ మేయర్ కుర్ర శేశకుమార్‌గౌడ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, ఘట్‌కేసర్, పోచారం, దమ్మాయిగూడల మున్సిపల్ చైర్‌పర్స్లు ముళ్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ సైదులు, బిఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, తహశీల్దార్, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ పార్టీని తరిమి కొడదాం

కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

అల్వాల్, అక్టోబరు 5 ప్రభాతవార్త: మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ పార్టీని తరమి కొట్టాలని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం అల్వాల్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి పాల్గొన్నారు. అంతకు ముందు గోల్నాక ఈ సేవా కేంద్రం నుంచి ఓల్డ్‌అల్వాల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ సాగింది. మల్కాజిగిరి పార్లమెంటరీ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్, సునిత రాము యాదవ్, మీన ఉపేందర్ రెడ్డితో పాటుగా ఇటీవల పార్టీలో చేరిన నందికంటి శ్రీధర్ సభలో పాలు పంచుకున్నారు. దేశానికి తెలంగాణా దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. విభిన్న సంక్షేమ పథకాలు ద్వారా ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనా దక్షతను జాతీయ నేతలు కొనియాడుతున్నారని చెప్పారు. చిమ్మ చీకట్లుగా ఉన్న తెలంగాణా ప్రాంతం నేడు వెలుగులు నింపుకుందన్నారు. వ్యవసాయంలో దేశానికి అన్నపూర్ణగా మారిందని తెలిపారు. సొంతింటి కలను డబుల్ బెడ్‌రూము ఇళ్ళు ద్వారా ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. పింఛన్‌లు, కళ్యాణలక్ష్మీ, దళిత బందు తదితర పథకాలు ప్రజలకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అమలు కాని హామీలుతో ముందుకు వస్తున్నాయని అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు కాని పార్టీ శాస్వతమని తెలిపారు. క్యాడర్‌కు పార్టీ అండగా ఉంటుందన్నారు. మల్కాజిగిరి నుంచి బరిలో మర్రి రాజశేఖర్ రెడ్డి ఉంటారని మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు నేతలు బద్దం పరశురామిరెడ్డి, అనీల్ కిషోర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవం లేని చోట ఇమిడ లేకే పార్టీ మార్పు : శ్రీధర్

అల్వాల్, అక్టోబరు 5 ప్రభాతవార్త: గౌరవం ఇవ్వని పార్టీలో ఇమిడ లేకే బిఆర్ఎస్‌లో చేరానని నందికంటి శ్రీధర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన అల్వాల్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరిలో కొన ఊపిరితో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్ నింపామని ఆయన తెలిపారు. ఆర్థికంగా నష్ట పోతున్నా తట్టుకుని క్యాడర్‌ను ముందుకు తీసుకుని వెళ్ళానని చెప్పారు. తనతో పాటుగా నేతలు, కార్యకర్తలుపై దాడులు జరిగాయని కేసులు ఎదుర్కొన్నామని వివరించారు. కష్టాలు ఎన్ని ఎదురైనా తల్లిగా భావించి కాంగ్రెస్ పార్టీ జెండా గర్వంగా ఎగిరే విధంగా పని చేశానని తెలిపారు. బిసి వర్గాలకు కాంగ్రెస్‌లో సముచిత స్థానం ఉంటుందని ఆశించానని పేర్కొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి అందలం ఎక్కించడం ద్వారా తమను అవమాన పరిచారని తెలిపారు. కుటుంబంలోని ఒక వ్యక్తికే టిక్కెట్ అన్న కాంగ్రెస్ డిక్లరేషన్ కూడా అబాసు పాలైందన్నారు. వ్యక్తిగతంగా తాను ఎవరికీ వ్యతిరేకం కాదని రాజకీయంగా మాత్రమే విభేదాలు ఉన్నాయని స్పష్టం చేశారు. మల్కాజిగిరి టిక్కెట్ ఎవరికి ఇచ్చినా గులాబీ జెండా మరోసారి ఎగరవేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అభివృద్ధి నా ఎజెండా: ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్, అక్టోబరు 5 ప్రభాతవార్త: అభివృద్ధి తన ఎజెండా అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పంచ్‌షీల్ కాలనీలో సిసి, బిటి రోడ్డులను ప్రారంభించడం జరిగింది. అనంతరం కాలనీ వాసులుతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. పలు సమస్యలుపై వారితో చర్చించారు. అనతి కాలంలోనే పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను స్థానికులు వివరించారు. మంచినీరు, డ్రైనేజీ ప్రధానంగా చర్చకు వచ్చింది. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మైనంపల్లి హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్ బిఆర్ఎస్ నేతలు సురేందర్‌రెడ్డి, రాజు యాదవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బాల బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 5, ప్రభాతవార్త కూకట్‌పల్లిలోని శ్రీ సాయి అలేఖ్య సంఘ సేవా సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్రలోనే మొట్ట మొదటిసారి బాలల మీద తీసున్న పాట బాల బతుకమ్మ - రాజన్న ఫేమ్ అనే పోస్టర్‌ను వ్యవస్థాపక అధ్యక్షురాలు గురువారం తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు గొట్టిముక్కల పాండురంగరావు నివాసానికి వెళ్ళి కలిసి పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పాండురంగరావు మాట్లాడుతూ సాయి అలేఖ్య సంస్థ మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు వారికి అభినందనలు తెలుపుతూ ఈయొక్క సంస్థకి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఇలా బాలలను ప్రోత్సహిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్, ఆల్విన్‌కాలనీ, జయశంకర్ కాలనీలో ఇరవై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డు మీద నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటి కాలనీని సుందరంగా తీర్చిదిద్దుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్‌యాదవ్, శివరాజ్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, వి.రాజబాబు, సుధాకర్‌రెడ్డి, పోశెట్టిగౌడ్, శ్రీధర్, సంతోష్ బిరాదర్, రెహమాన్, ఇస్మాయిల్, రాజు, యాదవ్, మల్లికార్జున్, మహేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాస్‌గుప్త, రంగారావు, భీష్మకు మార్, చారి, లక్ష్మీ, వనజ, శ్రావణి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను చూసి బిఆర్ఎస్ నేతలకు భయం పట్టుకుంది

టిఎస్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను చూసి భారాస నేతలకు భయం పట్టుకుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కర్యాదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. గురువారం సనత్‌నగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ కాలనీలో కాంగ్రెస్ గ్యారంటీలను ఇంటింటికి అభయహస్తం పేరుతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ భారాస ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టి అవినీతి పాలన చేస్తుందని విమర్శించారు. అనేక పథకాల కేటాయింపులో మహిళల కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసిందని తెలిపారు. ఒక మహిళ అభ్యర్థిగా మహిళల సమస్యలను తాను అర్థం చేసుకోగలనని తెలిపారు. మోడీ ప్రభుత ం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్యాస్ ధరలు తగ్గించిందని ఆరోపించారు.స్థానిక నాయకులు మోసిన్, విజయ్‌తో పాటు స్థానిక యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మైనంపల్లికి శుభాకాంక్షల వెల్లువ

కొంపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త : బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసానికి చేరుకొని మార్యదపూర్వకంగా కలుస్తున్నారు. ఈమేరకు జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సూదుల సంపత్‌గౌడ్, సీనియర్ నాయకులు కొలన్ హన్మంత్‌రెడ్డి గురువారం మైనంపల్లిని కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ అవినీతి పాలనతో ప్రజలకు అన్యాయం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంధంకాను మోగించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డిసిసి వైస్‌ప్రెసిడెంట్ దమ్మని శ్రవణ్‌కుమార్, సెక్రటరీ శ్రీనివాస్, నాయకులు బాలయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో 2550 డబుల్ ఇండ్ల పంపిణీ

దుండిగల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి దుండిగల్‌లో గురువారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లతో కలిసి లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని పేదల కోసం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పథకాన్ని చేపట్టిన గొప్ప నాయకుడు సిఎం కేసిఆర్ అన్నారు. పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి విజయంతంగా అమలు చేస్తున్నాం. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. పేదలు సంతోషంగా ఆత్మగౌరవంతో బ్రతకాలి అఏ మంచి ఉద్దేశ్యంతో ఎంతో విలువైన స్థలంలో విశాలమైన ఇండ్లను నిర్మించి పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా లక్కీడ్రా ద్వారా లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులు ఇబ్బందులు పడకుండా ముందుచూపుతో పథకాలను ప్రవేశపెడుతున్నాము. రాబోయే రోజుల్లో పేదల కోసం అనేక పథకాలను తీసుకువచ్చే యోచనలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా మూడవసారి పదవిభాధ్యతలను కేసిఆర్ చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్‌డివో శ్

పేదల ఇంటి కల నెరవేర్చిన ఘనత కేసిఆర్‌దే..



డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కుషాయిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త : పేదల ఇంటి కలను నెరవేర్చిన ఘనత సిఎం కేసీఆర్‌కి దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ బస్తీలో ఏర్పాటుచేసిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రబుదాస్‌తో కలిసి డబల్ బెడ్‌రూమ్ పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు లేని పేదల కలలను సాకారం చేసే విధంగా నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లు ఉచితంగా నిర్మించి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు, గోల్లురి అంజయ్య, జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

సరూర్‌నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజల భవిత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆ పార్టీ రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిలు అన్నారు. సోనియా గాంధీ ఇటీవల తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో రాష్ట్ర ప్రజల కోసం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై గురువారం వారు జల్‌పల్లి మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అహ్మద్ బామ్ ఆధ్వర్యంలో నబీల్ కాలనీ తదితర ప్రాంతాల్లో పాదయాత్రలు చేస్తూ ప్రజల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను వివరిస్తూ కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ నెరవేరుస్తుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రావు, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, చల్లా బాల్‌రెడ్డి, మన్న రవికుమార్, యూసుఫ్ ఖాద్రి, ఫైసల్ ఖాద్రి, ఖాదర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీ సాయినగర్‌లో బతుకమ్మ చీరల పంపిణీ

నేరెడ్‌మెట్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆడపడచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం పంపిణీ చేయడం జరుగుతుందని జీహెచ్ఎంసి మల్కాజిగిరి మున్సిపల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ రాములు పేర్కొన్నారు. గురువారం వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కేంద్రంలో ఆయన సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్, కార్యదర్శి బుగ్గ ఉపేందర్, కస్తూరిబా మహిళా సంఘం అధ్యక్షురాలు సింగం కళమ్మ, ఉపాధ్యక్షురాలు శ్యామల సునీత, కార్యదర్శి హేమలత, తదితరులతో కలసి బతుకమ్మ చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలను రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో చీరలను తీసుకోవాలని కోరారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు : జ్యోష్ణ

రామంతాపూర్, అక్టోబరు 5 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణనాగేశ్వర్‌రావు తెలిపారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ పంకజతో చర్చించి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. వివేక్‌నగర్‌లో రూ.40 లక్షలు, దోభీఘాట్‌వద్ద రూ.51లక్షలు, భరత్‌నగర్‌లో రూ71లక్షలు, ఇందిరా నగర్‌లో రూ.30లక్షలు, మెట్ర గల్లీలో రూ.53లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

మున్సిపాలిటీలో సమస్యలు లేకుండా చూస్తా

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, కౌన్సిలర్లు

హయత్‌నగర్, అక్టోబరు 5 ప్రభాతవార్త: కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను పూర్తిచేసి పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో సమస్యలు లేకుండా చూస్తామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో 9.50 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు ఆయన స్థానిక కౌన్సిలర్లతో కలిసి గురువారం శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో ప్రధానమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు 3 కోట్ల మున్సిపాలిటీ నిధులతో పాటు మరో 3 కోట్ల రూపాయలను హెచ్ఎండీఏ నుంచి మంజూరు చేయించినట్లు వివరించారు. పనులు పూర్తయితే పెద్దఅంబర్‌పేటలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఇక స్మశానవాటికల అభివృద్ధి, సీసీరోడ్లు, తాగునీరు వంటి సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మరిన్ని నిధులను కేటాయించి నియోజకవర్గంలో పెద్దఅంబర్‌పేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్ చైర్‌పర్సన్ చామసంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మోతెమణెమ్మ, విద్యావతివిజేందర్‌రెడ్డి, అనురాధసురేష్, పసులరాజేందర్, అనుపమసుప్రసేనారెడ్డి పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో కార్పోరేటర్ పాదయాత్ర

స్థానికులతో మాట్లాడుతున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త: నాచారం హనుమాన్‌నగర్‌లో నిలిచిపోయిన సామాజిక భవనం నిర్మాణం పనులను త్వరిగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈమేరకు హనుమాన్ నగర్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక భవనం నిర్మాణం కోసం రూ.20.50లక్షల నిధులు మంజూరైన కాంట్రాక్టర్లు ఎవరు సరైన వారు రాకపోడంతో పనులను ఆగిపోయాయని ఈ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తామని, ఈ ప్రాంతంలో బస్తీ దావఖానాను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అదేవిదంగా మంచినీరు లోప్రెషర్‌తో వస్తున్నాయని, డ్రైనేజీ సమస్యను అధికారులకు ఫిర్యాదు చేసినా వారు రావడలేదని కార్పోరేటర్ దృష్టికి స్థానికులు తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, బారాసా నాయకులు సాయిజన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, బాలమణి, కామేశ్వరీ, సుజాత, లక్ష్మి శంకర్, అంజమ్మ, సంతోష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సైదాబాద్ డివిజన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్‌లో పలుఅభివృద్ధి పనులను మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఫిష్‌మార్కెట్ వద్ద సిసి రోడ్డు, ఎపి హెచ్‌బి సైదాబాద్ కాలనీ వాటర్‌ట్యాంక్ ఫెన్సింగ్ వాల్, నార్త్‌ఈస్ట్ అపార్ట్‌మెంటు సమీపంలోని పార్కులో వాకింగ్ ట్రాక్, గాంధీపార్క్‌లో ఓపెన్ జిమ్, కళ్యాణ్‌నగర్‌లో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే చర్యలు

ఉప్పల్, అక్టోబరు 5 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డ వద్ద రోడ్డు పక్కన చెత్త చెదారం వేయకుండా గురువారం డిఇ చందన, శానిటరీ సూపర్ వైజర్ రాజేశ్వర్‌రెడ్డి స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీరప్పగడ్డ గౌడ స్మశనవాటిక వద్ద గత కొద్ది రోజులుగా రోడ్డు పక్కన చెత్తాచెదారం వేసి వెళుతున్నారని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నిషేదమని, ప్రజలు విధిగా ఆటో రిక్షాలకు చెత్త అందజేయాలని సూచించారు. రోడ్డు పక్కన చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు గడ్డం పాపిరెడ్డి, అక్రమ్, పెద్దస్వామి, నర్సింగ్‌రావు, గొరిగె నరసింహా, డా.ఏలేందర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి శ్రామికనగర్‌లో పవర్‌బోర్ ప్రారంభం : ఎమ్మెల్యే మైనంపల్లి

నేరెడ్‌మెట్, అక్టోబర్ 5 ప్రభాతవార్త : ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని మౌలాలి డివిజన్ శ్రామిక నగర్ సంఘంలో వాటర్ బోరు కోసం రూ. 1లక్ష 50వేల సొంత నిధులను కేటాయించి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎటువంటిసమస్య ఉన్న తానుతీర్చడానికి సిద్ధంగా ఉన్నానని ప్రజల కోసమే తాను జీవిస్తున్నానని తెలిపారు. 24గంటలు ప్రజల కోసమే తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవలో ఎల్లప్పుడు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్, కార్యదర్శి వెంకటస్వామి, భరత్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షులు మంద భాస్కర్, ఉపాధ్యక్షులు సాయిలు, బాలరాజు, కార్యదర్శి కృష్ణ సాగర్, బుద్దుడు సాగర్, లక్ష్మినారాయణ, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

సరూర్‌నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనకు దిగిన ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రకటించింది. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిరసన కార్యక్రమంలో పాల్గొని స్పృహ కోల్పోయి ఆసుపత్రి పాలై చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఆశా వర్కర్ కవితను ఆమె నివాసంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశావర్కర్ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, పద్మశ్రీ, సిద్ధుచారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డిని అరెస్టు చేయాలి : చింతల రవికుమార్

వనస్థలిపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వాల్‌పోస్టర్లు వేసిన చంపాపేట బిజెపి కార్పొరేటర్ వంగ మదుసూదన్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వనస్థలిపురం బిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్‌గుప్త కార్యకర్తలతో కలిసి వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డికి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎల్‌బి నగర్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై రౌడీషీట్ తెరవాలని వాల్‌పోస్టర్లు వేసిన మధుసూదన్‌రెడ్డిపై కార్యకర్తలు భగ్గుమంటున్నారని వెంటనే మధుసూదన్‌రెడ్డిని అరెస్టుచేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరాధారమైన ఆరోపణలతో వాల్‌పోస్టర్లు వేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మధును అరెస్టు చేయాలని, లేని యెడల బిఆర్ఎస్ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భూ కబ్జా మర్డర్ కేసులున్నా నువ్వు మచ్చలేని సుధీర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కబడ్దార్ వంగా అని హెచ్చరించారు.

ఎల్బీనగర్ ఓటర్లు5,66,814 - 570 పోలింగ్ కేంద్రాలు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. శాసనసభ నగర త్వరలో మూ గనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఓటరు తుది జాబితాను ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలోని 11 డివిజన్లో 5,66,814 ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పురుషులు 2,96,017, మహిళలు 2,70,696, ఇతరులు 101 ఉన్నారు. ఆగస్టునుంచి అక్టోబర్‌వరకు 5,34,811 మంది ఓటర్ జాబితాలో ఉండగా 2 నెలల అనంతరం సుమారు 32వేల మంది ఓటర్లు పెరిగినట్లు అధికారులు వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో 570 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

మలక్‌పేట, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ రూమటాలాజి వైద్య నిపుణులు డాక్టర్ దత్తకుమార్, డాక్టర్ అశోక్ సూచించారు. గురువారం మలక్‌పేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 7న మలక్‌పేట్‌లోని దత్త కుమార్ క్లినిక్‌లోని శ్రీనివాస మెడికల్ షాప్ ప్రాంగణంలో ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నామని శిబిరంలో ఉచిత యూరిక్ యాసిడ్ టెస్ట్, ఉచిత నరాల పటిష్ట పరీక్షలు చేస్తారని తెలిపారు. మద్యం, మాంసాహారం అలవాట్లు ఉన్నవారు తరచూ యూరిక్ యాసిడ్ పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. తద్వారా కిడ్నీలు, కీళ్లను కాపాడుకోవచ్చన్నారు.

వార్డు అభివృద్ధే లక్ష్యం : కౌన్సిలర్ జ్యోతిజంగయ్య

తుర్కయంజాల్, ఆగస్టు 5 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఉమర్‌ఖాన్‌గూడ వార్డు అభివృద్ధే తమ లక్ష్యమని కౌన్సిలర్ సిద్దాల జ్యోతి జంగయ్య, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్ అన్నారు. ఉమర్ ఖాన్‌గూడలో రూ.10లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్‌డ్రైనేజీ పనులకు జ్యోతి, శ్రీలత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా అన్ని కాలనీలను కూడా అభివృద్ధి చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో సమస్యలులేని వార్డుగా కాలనీలుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాల బలదేవరెడ్డి, కందాల బిందు రంగారెడ్డి, గజ్జల ప్రమీల కృష్ణారెడ్డి, పువ్వాడ శ్రీనివాస్ గుప్తా, నల్ల ధర్మారెడ్డి, నల్ల మల్లారెడ్డి, సామల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగింత

మల్కాజిగిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త : అమెరికాలో మరణించిన మల్కాజిగిరి మారుతీనగర్‌కు చెందిన రేవంత్ మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. గురువారం ఎయిర్‌పోర్టుకు వస్తుందని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి ఎయిర్‌పోర్టు అధికారులు, స్థానిక పోలీలు, అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఒక గంట సమయంలో విమానాశ్రయంనుండి తల్లిదండ్రులకు మృతదేహాన్ని దగ్గర ఉండి అప్పగించారు. ఆపద సమయంలో తమ వెంట ఉండి తమ కుమారుడి మృతదేహాన్ని త్వరగా అప్పగించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకుగాను ఎమ్మెల్యే మైనంపల్లికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యపురిలో బతుకమ్మ చీరల పంపిణీ

చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, విటల్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బతుకమ్మ చీరల పంపిణి చేనేత కళకారుల జీవితాల్లో వెలుగు నింపుతోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ మున్సిపల్‌కాలనీలో గురువారం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డితో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులను తోబుట్టువులుగా భావించి బతుకమ్మ పండుగ కానుకగా చీరలను పంపిణీ చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిఉండి అర్హులైన మహిళలు ప్రతిఒక్కరు బతుకమ్మ చీరలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపకమిషనర్ అరుణ, నాయకులు నర్సి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శరత్‌చంద్ర, నరేష్, శ్రీహరి, సుదర్శన్‌రెడ్డి, గట్టు శ్రీను, రమణారెడ్డి, తులసికృష్ణగౌడ్, జలందర్, శిల్ప, ఇందిరా, స్వప్న పాల్గొన్నారు.

బస్తీదవాఖానా నిర్మాణ పనులు వేగవంతం

బస్తీ దవాఖానా పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, అక్టోబరు 5 ప్రభాతవార్త : రామంతాపూర్ రాజేంద్రనగర్‌లో నిర్మిస్తున్న బస్తీ దవాఖానా పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా బస్తీ దవాఖానా నిర్మిస్తున్నామని, పేదలక ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి దవాఖానా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్వేతశ్రీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, స్థానిక నేతలు రుద్రాల నరసింహా, వేముల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక

సైదాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. మంద సత్యనారాయణరెడ్డి, దాసరి కృష్ణారెడ్డి, సామ శ్రీకాంత్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ రెడ్డి, సామ బబ్లూ మోహన్ రెడ్డి, మెట్టు వెంకటరెడ్డిలు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, గూడూరు మధుసూధన్‌రెడ్డి, ముద్ద కళా వ్యణ్‌చక్రవర్తి, గౌడూరు గౌతమ్‌రెడ్డి, జిట్ట తిరుపతిరెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు

ఉప్పల్, అక్టోబరు 5 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.2 కోట్ల పది లక్షలు మంజూరు చేసిందని బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, అన్య బాలకృష్ణ, సుక్క కిరణ్ తెలిపారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకుని రావడంతో ఆయన ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గత వారం రోజుల క్రితం జోనల్ కమిషనర్ పంకజను కలిసి సమస్యలపై విన్నవించగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉప్పల్ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. నిధులు మంజూరు చేసిన బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

నిరు పేదలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.గోపాల్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తెస్తూ పేద ప్రజల ఆదరణ చూరగొంటున్న కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గంలోని ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ఇస్క్రఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్ విజ్ఞప్తి చేశారు. సరూర్‌నగర్ మండలం ఎన్టీఆర్‌నగర్‌లోని తెలంగాణ ఫంక్షన్‌హాల్‌లో ఇస్క్రఫ్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. సీపీఐ భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2 కార్యదర్శి ఐ.పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వేలాది మంది ఇండ్లు లేని పేద ప్రజలు హాజరయ్యారు. అద్దెలు కట్టలేం ప్రభుత్వ స్థలాల్లో జాగా ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్.గోపాల్ మాట్లాడుతూ సొంతింటి కలను కలిసికట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ విషయమై మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఇళ్లస్థలాలు ఇచ్చేవరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమూద్, మహ్మద్ ఇస్మాయిల్, మున్నాబాయ్, షకీల్, జీ.యాదయ్య, సయ్యద్ ఇస్మాయిల్, ఎండీ.ఇస్మాయిల్, మునీర్‌పటేల్, నజీబ్‌ఖాన్, జాహెద్, ఎస్ఎ. మన్నన్, షేక్‌మియా, సిద్ధిఖీ పాల్గొన్నారు.

పేదల సంక్షేమం బిఆర్ఎస్ ధ్యేయం: సామ

డబుల్‌బెడ్‌రూం పొందిన వారితో మాట్లాడుతున్న సామ సుందర్‌రెడ్డి

సైదాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త: పేదల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూం పొందిన అర్హులతో గురువారం ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెల ంగాణాను దేశంలోనే అగ్ర స్థానంలో నిలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా పని చేస్తున్నా: మంత్రి సబితారెడ్డి

శంకుస్థాపనలు చేస్తున్న మంత్రి: పక్కన మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్

సరూర్‌నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి అభివృద్ధి, సంక్షేమంపై బాధ్యతగ